కథ

అందం శరణం గచ్ఛామి

# నన్ను దోచుకుందువటే..!

సౌభాగ్యరావు సౌందర్యారాధకుడు. ప్రకృతిలోని అందాల్ని పట్టిపట్టి, మార్చి మార్చి చూస్తూ పలకరిస్తూ, పులకరిస్తూ మైమరచిపోతుంటాడు. జల్లువానలో తడిసి రావడమన్నా, చీకటి అందాన్ని అన్వేషిస్తూ రాత్రిని లెక్కచెయ్యకుండా నడుస్తూ పోవడమన్నా భలే ఇష్టం. అటువంటి సమయంలోనే ఒక వర్షం నాటి రాత్రి అనుకోకుండా కౌశల్యాసతిని చూశాడు. నిజానికి ఆమెపూర్తి పేరు

- మంతెన
సూర్యనారాయణరాజు





చీకట్ల కౌశల్యాసతీదేవి. ఆమె చాలా తెలివైనది. అంతేకాదు మాటకారి. అన్నిటినీ మించి పెద్దన వరూధినికి, భట్టుమూర్తిగిరికకు, చేమకూర వెంకన్న సుభద్రకు ఉన్నంత అందచందాలు కూడా ఉన్నాయి. అప్సరసలు ఆమెకాలికి దిగదుడుపే! పాపం పెళ్లినాటికి సౌభాగ్యరావుకి తెలియనిదల్లా ఆమె హస్తలాఘనం. పెళ్లైన రెండేళ్ల వరకూ కాపురం పెట్టడం సౌభాగ్యరావుకి కుదిరిందికాదు. మూడోసంవత్సరంలో విజయవాడలో మకాం పెట్టగలిగాడు. ఇల్లాలయ్యాక కౌశల్యా సతిలో అందాలు మరింత ఇనుమడింపసాగాయి. ఒకటో తారీఖున జీతం తీసుకుని ఇంటికొస్తూ పువ్వులు వగైరాలు కొనుక్కొచ్చాడు. రాగానే కాఫీ కప్పుతో భర్తకు ఎదురెళ్లి, కప్పు చేతికందించి, హేండ్‌బ్యాగ్ తీసుకెళ్లి బీరువాలో పెట్టింది కౌశల్యాసంతి. రాత్రి ముగ్గులో వుండగా "ఏమండీ మీముక్కు కొద్దిగా సర్జరీ చేయిస్తే అచ్చుతమిళహీరో అజిత్‌లా గుంటా రండీ!" అని కాంప్లిమెంటిచ్చింది. పొంగిపోయాడు.

నాలుగు రోజులు గడిచాకా అవసరంవుండి బీరువాతెరిచి క్యాష్ చూస్తే తానుతెచ్చిన క్యాష్ తగ్గినట్టు అనిపించింది సౌభాగ్యరావుకి. భార్యను పిల్చి "సతీ! ఇందులో లెక్కేమైనా తీశావా?" అని అడిగాడు. కౌశల్య దగ్గరకెళ్లి భర్త తలలోకి తన వేళ్లు పోనిస్తూ, మరో చేత్తో గెడ్డం పైకెత్తి శృంగారం ఒలకబోస్తూ "నాకు రెండువేలు అర్జెంటుగా కావలసివచ్చి తీశాను. మీతె చెబుదామని మర్చేపోయాను. సారీనండీ!" అందినేలచూపులు చూస్తూ. "ఓకే...!దానికేం భాగ్యం. మరో ఐదొందలు తీసుకోయావా!" అన్నాడు. మునిపంటపెదవి నొక్కుకుంటూ "అరే...అయితే యిప్పుడు తీస్కొనేదా...!" అంది. వద్దలే అన్నట్లు తల అడ్డంగా ఆడిస్తూ వెళ్లేదాన్ని ఆగమన్నట్లు కొంగుపట్టిలాగి ఆమెను అక్కున చేర్చుకోబోయాడు. కానీ దొరక్కుండా కౌశల్యా సతీ లేడిలా అతని నుండి జారిపోయింది.

సతి అని పిలవడం అతనికి ఇష్టం. కౌశల్య అనిపిలిపించుకోవాలని ఆమె ఉబలాటం. శ్రీమతి సలహా ప్రకారం హైద్రాబాద్ వెళ్లినప్పుడు ముక్కుకు లైట్‌గా సర్జరీ చేయించుకున్నాడు. ఇంటికి తిరిగి వచ్చిన మగణ్ణి, తన సలహాని పాటించినందుకు కౌశల్య ఎంతగానో మెచ్చేసుకుంది. కౌశల్య ఆసమయంలో తానొక సత్యభామ, భర్త సౌభాగ్యరావు భార్య కనుసన్నలో మెలగే గోపాలకృష్ణుడనుకుంది. కోలీగ్స్ అంతా సౌభాగ్యరావుని ముక్కు ప్లాస్టిక్ సర్జరీతో ఇనుమడించిన అందం చూసి అభినందన పరంపరలతో ముంచి ఎత్తేశారు. ఈ సలహా ఇచ్చింది ఎవరా అని ఆరాతీస్తే, నా బెటర్ హాఫ్ కౌశల్యాసతి అని టక్కున చెప్పేశాడు.

అందరిదృష్టీ ఆమెమీద పడింది. కొందరైతే ఇంటికెళ్లి పెళ్లాల మీద విరుచుకుపడ్డారు. మీరూవున్నారెందుకు? ఏనాడైనా భర్తల అందచందాలు పట్టించుకున్నపాపానపోరు. పెద్దమ్మోర్లు, డబ్బులు దండుకోవడం తప్ప అని తిట్టిపోశారు. సౌభాగ్యరావు ఫ్రెండ్స్‌లో ముఖ్యుడు సుబ్బారావు, అతని భార్య భర్తమాటవిని తెలివిగా ఇలాగంది. "పిచ్చి శ్రీవారూ అందముందే కొరుక్కుతింటామా! అయినా పెద్దలేనాడో భార్యా రూపవతీ శత్రువు అన్నారు.





మీకేంతెలీదు. ఆ కౌశల్య చెప్పిందని అతనలా చేస్తే చేసుండొచ్చు, మరింకా అందంగా తయారైతే నాకొంపకూలి పోదూ! ఏ వగలాడో మిమ్మల్ని లైన్లో పెట్టుకుంటే అప్పుడు నాగతేంటి" అంది. సుబ్బారావు పెళ్లానికున్న సమయ స్ఫూర్తికి మెచ్చిమాటలతో ఆమెను ఎత్తి కుదేసినంత పనిచేశాడు.

సౌభాగ్యరావు భోజనం చేస్తుంటే పొలమారింది. వెంటనే అతని ఎడం చేతికి మంచినీళ్లు అందించింది కౌశల్య. తనే నెత్తిమీద నెమ్మదిగా చేత్తో చంటి పల్లాడికి కొట్టినట్లు కొడుతూ "ఎవరో తరుముకొస్తున్నట్టు తినకపోతే కాస నిదానంగా తికూడదూ!" అంటూ సున్నితంగా మందలించింది. రావు మరింత హైరానాపడుతూ "సతీ...! నా ఫ్యాంట్ సీక్రెట్‌లో పాతికవేల కట్ట ఉంది. అది తెచ్చి హేండ్‌బ్యాగ్‌లో పెట్టు. వెంటనే బ్యాంక్ డి.డి. తీసిహెడ్డాఫీస్‌కి పంపించాలి, క్విక్" అన్నాడు. వెంటనే అక్కణ్ణుంచి వెళ్లి బీరువాలోని హేంగర్ తీసి శ్రీవారి ఫ్యాంటుసీక్రెట్ పాకెట్‌లో చెయ్యిపెట్టింది. ఐదువందలనోట్లున్న పాతికవేల సగం కట్ట, మరోవెయ్యి రూపాయలు వందలు విడిగా ఉన్నాయి. విడిగావున్న ఆ వెయ్యి తన తన నగల పెట్టెలో దాచేసి, మిగిలింది తీసికెళ్లి భర్తహేండ్ బ్యాగ్‌లో పెట్టి స్కూటర్ బాక్సులో సర్ది తాళం వేసి తీసుకొచ్చి కీస్ భర్తకు అందించింది. భర్త చేతులు కడుక్కోగానే తనపైట కొంగు తుడుచుకోండన్నట్లు అందించింది. సౌభాగ్యం మహద్భాగ్యంగా భావించి ఆనందంగా దానితో నోరుచేతులు తుడుచుకున్నాడు. అంతేకాదు ఓ తడి పొడి కిస్ ఇవ్వబోయాడు. లేడిలా ఆమె తప్పించుకుని పారిపోయింది. స్కూటర్ స్టార్ట్ చేస్తున్న భర్త దగ్గరకు ప్రేమగా వెళ్లి లాఫింగ్

ఫేస్‌తో ఎదురొస్తూ "లెక్క జాగ్రత్త! అసలే మీకు వ్యాపకాలెక్కువ" అంటూ జాగ్రత్త చెబుతూ చెయ్యి ఊపింది, ఓ ఫ్లైంగ్ కిస్ అందించింది. సౌభాగ్యం దాన్ని రిసీవ్ చేసుకుని నవ్వుతూ స్కూటర్ పోనిచ్చాడు.

***

పిల్లలు పుడితే అందం పోతుందని ఎవరో శంఖిణీ స్నేహితురాలు చెబితే కౌశల్య భర్తకు తెలియకుండా కొంత కాలం ఏవో గర్భనిరోధక మాత్రలు వాడింది. అది తెలిసి ఆమె తల్లిదండ్రులు, సౌభాగ్యరావు తల్లి దండ్రులు సతిని బాగా మందలించారు. పెద్దగా వారి మందలింపులకు ఆమె బాధపడలేదుగాని, తన అపురూపమైన అందం పోతుందని మాత్రం భయపడసాగింది. భర్తకలుగజేసుకుని నాకు వంశోద్ధార కుడో, లేక బేబీనో కావాలి. నా ప్రతిరూపం నీ ద్వారా లోకంవెలుగు చూడాలి అన్నాడు. అంతే! ఎంతైనా ఆడదిగదా! భర్తకోరిక కాదనలేక పోయింది. గర్భవతి అయ్యింది. ఎప్పటికప్పుడు లేడీ డాక్టర్‌కి చూపిస్తు న్నాడు సౌభాగ్యం. అదీకాక భార్యను భూమి మీద కాలుమోపనీయకుండా ఏడుమల్లెపూల ఎత్తున జాగ్రత్తగా చూసుకుంటున్నాడు. పనిమనిషిని పెడతానంటే తానే వద్దంది. ఒకరోజు భర్తజేబులోంచి అతడు చూస్తుండగానే ఐదువందలు తీస్తూ "డార్లింగ్! మన బాబుకు స్వెట్టర్ అల్లాలని ఉంది" అంది. దానికేం భాగ్యం తీసుకో అన్నట్లు గంగిరెద్దులా తలాడించాడు సౌభాగ్యం. ఆ డబ్బుతీసుకెళ్లి బజార్లో లాట్రీ టిక్కెట్లు రకరకాలవి రెండువందలు తగలేసి కొంది. మిగిలిన సొమ్ముతో రాబోయే కాలంలో పుట్టుబోయే శిశువుకని స్వెట్టర్‌కి కావలసిన ఊలు దారాలు, వగైరాలు తెచ్చుకుంది.

ముచ్చటగా మూడు నెలలు కాలం ముందుకు జరిగింది. ఒక రోజున సౌభాగ్యరావు క్యాంపు నుంచి తిరిగొస్తూ డస్ట్ బిన్ చూస్తే బోలెడన్ని లాటరీ టికెట్టు ముక్కలు వెక్కిరస్తూ కనిపించాయి. విస్తుపోయాడు. రెక్కలకష్టాన్నే తప్ప ఆయాచితంగా వచ్చే అదృష్టాన్ని నమ్మని అతగాడు అనీజీగా ఫీలయ్యాడు. తన దగ్గర తీసుకున్న సొమ్ముతో సతి చేసే నిర్వాకం ఇదన్న సంగతి గ్రహించగలిగాడు. రాత్రిపడుకోబోయే వేళ పాలగ్లాసుకూడా తెచ్చిన శ్రీమతిని చూశాడు, లేచివెళ్లితాను కుంకుమపువ్వు భార్యకిస్తూ ఇది కొంచెం అందులో కలుపుకుతాగు అన్నాడు. ఆమె ఎందుకని కళ్లుపెద్దవి చేసి అడిగింది. ఎందుకేవిటి పుట్టే బిడ్డ ఆడైనా, మగైనా నీలా దబ్బపండులాగుండొద్దూ అందుకని చెప్పాడు. సతి ఆనందంగా దాన్ని కలుపుకున తాగింది. ఆమె భుజం మీద చెయ్యేస్తూ రావు "ఈ లాటరీలపిచ్చి ఎప్పట్నుంచి?" అని అడిగాడు. చిరునవ్వు నవ్వేస్తూ భర్త బుగ్గగిల్లి "ఏం చెప్పమంటారు, నా పిచ్చినాది. సీరియస్ కాకండి. ప్లీజ్ సారీ...అండీ! ఏదో సరదగా రెందొడందు పెట్టి కొన్నా! ఒక్క టిక్కెట్టుకైనా ప్రైజు తగలక పోతుందా అని. నిజంగా ప్రైజువస్తే మనబాబుని రాకుమారుడిలా

పెంచుదామని. తగల్లేదు లీవ్‌యిట్' అంటూ తనేలైటు తీసేసింది.

వారం రోజులని క్యాంపుకెళ్లి ఒళ్లుబాగుండక సౌభాగ్యరావు రెండ్రోజుల్లోనే తిరిగి ఇంటికి వచ్చేశాడు. వీధిలోంచి వచ్చి డోర్ ఐ లోంచి చూస్తే లోపలపేకాడుతున్న నలుగురు యువతులు కనిపించారు. ముందు షాక్ అయ్యాడు. ఓహో తన భార్య చతుర్ముఖపారాయణి కూడా అన్న మాట అని భావించాడు. ప్రతి వాళ్లముందూ నోట్లు చిల్లర చేతులు మారుతున్నాయి. ఎంతోసేపు నిలబడతాడు. బజర్ నొక్కాడు. అక్కడ సెటప్

భర్తజేబులోంచి అతడు చూస్తుండగానే ఐదువందలు తీస్తూ "డార్లింగ్! మన బాబుకు స్వెట్టర్ అల్లాలని ఉంది" అంది. దానికేం భాగ్యం తీసుకో అన్నట్లు గంగిరెద్దులా తలాడించాడు సౌభాగ్యం. ఆ డబ్బుతీసుకెళ్లి బజార్లో లాట్రీ టిక్కెట్లు రకరకాలవి రెండువందలు తగలేసి కొంది. మిగిలిన సొమ్ముతో రాబోయే కాలంలో పుట్టుబోయే శిశువుకని స్వెట్టర్‌కి కావలసిన ఊలు దారాలు, వగైరాలు తెచ్చుకుంది.

క్షణాలమీద మారిపోయింది. ఒకామె భజన ప్రారంభించిది. మిగిలిన వాళ్లు వంత పాటపాడుతున్నారు. బ్రహ్మాండమైన కోరస్ ఊపందుకుంది. మధ్యలో తన భార్య 'గోవిందో హరి' అంటే మిగిలిన ముగ్గురూ 'గోవిందో హరి' అన్నారు. సౌభాగ్యరావు భార్య గురించి తనలో అమ్మో ఎంతైనా నువ్వు గుండెలు తీసినబంటువే అనుకున్నాడు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడని నేను జేబుల్లోమరచిన చిల్లర కాజేసి ఇటువంటి ఆటపాటలకు, జూదాలకు తగలెడుతున్నావన్నటా అనే నిర్ణయానికి వచ్చాడు.

తలుపు తెరుచుకోవడం తనముందు నుంచే ఆ భామామణులు ముగ్గురూ చిరునవ్వులు నవ్వుకుంటూ కళ్లతో విష్ చేస్తూ రావుని హంసయానలై బయటికి వెళ్లిపోయారు. కౌశల్యాసతి భర్తకు టీ పెట్టి తీసుకొచ్చి యిచ్చింది. సారడిన్ గోలీ ముందు మింగి టీ సిప్ చేస్తూ "సతీ! నీకు జూదాల్లో మంచి ప్రవేశం ఉన్నట్లుందే!" అన్నాడు. ఆమె ఏమాత్రం ఖంగారుపడలేదు. చూపులగాలంతో భర్తను ఆకట్టుకోజూస్తూ "ఏం జెయ్యమంటారు. ఒకటే బోర్ కొడితే నాలుగు ఆటలాడుకున్నాం నలుగురూ. మీరొచ్చారుగా! ఇటుపై కాలక్షేపానికి లోటుండదు" అంది. రావు అనిజీ ఫీలౌతు బాధగా "నాకు తలనొప్పిగా ఉంది" అని గదిలోకెళ్లిపోయాడు ఖాళీకప్పు



భార్యకు అందించి. అల్మైరా లోంచి అమృతాంజన్ పెయిన్ బామ్ తీసుకొచ్చింది. భర్త తలను తనతొడమీద పెట్టుకుని పెయిన్ బామ్ స్మూత్‌గా రాసింది. సౌభాగ్యరావు "సతీ! చుట్టుపక్కల ఊళ్లో దొంగతనాలెక్కువగా జరుగుతున్నట్టు చెప్పు కుంటున్నారు. బహుశా నీ చెవిన ఆ విషయం పడుంటుంది, జాగ్రత్త! ఎవరినీ లోనికి రానీయకు" అన్నాడు. కౌశల్యాసతి పరధ్యానంల్లోంచి ప్రస్తుతం వచ్చి భర్తచొక్కా గుండీలుపెడ్తూ "నేనే పెద్ద దొంగననుకోండి. అటువంటప్పుడు మనింటికి వేరే దొంగలెవరొస్తారుగనుక" అంది నుదురూ బెరురూ లేకుండా. ఏమనాలో అతనికేం బోధపడలేదు. నిజం ఒప్పుకుందంటే తన భార్య చాలా చాలా గొప్పదన్న విషయం అర్థమయింది.

***

బజారుకెళ్లి కూరగాయలు తెచ్చి ఇంట్లో పెడ్తూ భార్యను ఎంత పిలిచినా పలకలేదు. సౌభాగ్యారవుకి ఖంగారెక్కువయ్యింది. చుట్టుపక్కల పోర్షన్ల వాళ్లని అడిగితే మాయింటికి రాలేదంటే మాయింటికి రాలేదని బదులు చెప్పారు. ఎందుకైనా మంచిదని పెరట్లోకి వెళ్లి చూశాడు. గోడకి నిచ్చెనవేసుంది. అనుమానంగా గోడెక్కి చూసి నిర్ఘాంతపోయాడు. సతి అవతలనున్న ఇటికల గుట్టమీంచి దిగి పక్కవాళ్లు చూడకుండా వాళ్ల పెరట్లో వున్న జామచెట్టుకాయలు ఎగిరెగిరికోస్తూ దర్శనమిచ్చింది. "సతీ...! అన్న పిలుపు విని వేగంగా ఆమె గుట్ట ఎక్కిగోడదగ్గరకొచ్చేసింది. గత్యంతరం లేక చెయ్యి అందిస్తేనెమ్మదిగా నిచ్చెన మీంచి దిగి త పెరట్లోకి వచ్చింది. వెధవ కాయల కోసం వెధవ పన్లూ నవ్వుతూ అంటూ కేకలేశాడు రావు. కౌశల్యాదేవి బాధపడట్టు నటించింది. రాత్రి మిగల ముగ్గిన రెండుకాయలుకోసి తనో బద్దతిని, భర్తకి కూడా పెట్టింది. భార్యను ఈ పరిస్థితుల్లో మాటలతో కూడా హింసించడం తప్పనిపించింది. సౌభాగ్యరావు మాట్లాడకుండా ఊరుకున్నాడు.

ఆదివారం పెద్ద పండుగ కావడం మూలాన భర్త కాళీగా ఇంటిదగ్గర ఉండటం చూసి, స్నేహితురాళ్లు ఇంటికొస్తే సాయం కాలం అరింటికి రావుతో చెప్పి షాపింగుకని బయల్దేరింది కౌశల్య. రాత్రి పదిగంటలవేళ వరకూ చూసి ఆకలికి ఆగలేక తనే వడ్డించుకు తిన్నాడు. భార్య రాకకోసం వీధివైపు మధ్య మధ్య చూస్తూ మరో ప్రక్క టి.వి. చూస్తూ కునికిపాట్లు పడుతున్నాడు. బజర్ నొక్కడం మానేసి తలుపుకొడుతుంటే తన భార్య అయ్యుండదని తలుపుతెరిచి చూశాడు. ఎదురుగా శ్రీమతి ముఖమంతా తప్పుచేసినదానిలా చెమటలుపోసేవాయి. లోనికెళ్లమని దారి ఇచ్చాడు. ఆలస్యం చెయ్యకుండా బాత్రూంలోదూరిలోపల్నుంచి కొత్తపట్టుచీర తీసుకొచ్చి బీరువాలో పెట్ట బోయింది. అది గమనిస్తూ సౌభాగ్యరావు "ఇదీ...! నీహస్తలాఘవానికి సంబంధిచినదే కదా! కొట్టు వాడికి తెలిస్తే ఎంత అప్రదిష్ట పోలీసులచేత ఇంటిలో సోదాచేయించి పట్టిస్తే ఎంత అవమానం" అంటూ మొత్తుకున్నాడు. సతి ఏం చెప్పినా వినిపించుకునేలాలేదు. మరునాడు కౌశల్యాసతి తమ్ముడు వచ్చిబావగారితో చెప్పి అక్కని మాయింటికి పురిటికి తీస్కెళ్తాననంటే సరేనన్నాడు. భార్య వెళ్లాకా తనే ఆ షాపుతెలుసుకుని పొరపాటున ఈ చీర మా బుట్టలో కలిసిందని చెప్పివాళ్లకి ఇచ్చి పరువుకాపాడుకున్నాడు.

***

పిల్లాడికి ఐదోనెలరావడంతో శ్రీమతి రేపు అక్కడికొస్తున్నానని ఫోన్ చేసింది. వీలుంటే స్టేషన్‌కి రమ్మనమనిచెప్పింది. సౌభాగ్యరావు పక్కింటి వాటావాళ్లకు తాళంయిస్తూ తన భార్య వస్తే ఇమ్మని చెప్పాడు. సాయంకాలం ఐదుగంటలవేళ అమూల్ స్ప్రే, ఫ్యారెక్స్, ఇంకాపళ్లు, పిల్లాడికి బోలెడు బొమ్మలువగైరాలు కొని తీసుకొచ్చాడు. భర్త స్కూటర్ ఆగడం కూడా ఆమె గమనించలేని పరధ్యానంలో ఉంది. గుమ్మంలో భర్త ప్రత్యక్షం కావడమే తడవుగా బాగా కంగారుపడిపోయింది. పాలు ఇస్తున్న పిల్లాడి నోట్లో రొమ్ముతీసి పైట సర్దుకుంది. లేచి పసివాడిని భుజాన వేసుకుని నిలబడింది. వాడు ఏడుపుమొదలెట్టాడు. భర్త దగ్గర్నుంచి రెండో చేత్తో అతను తెచ్చిన వస్తువులు ఆబగా అందుకుంది. లోపల అడుగుపెడుతూనే "నువ్వొచ్చి ఎంతసేపయ్యింది సతీ!" అని అడిగాడు వెంటనే "అరగంటయ్యింది. బాత్రూం కెళ్లి కాళ్లూచేతులూ ముఖం కడుక్కురండి. ఫ్లాస్కులో మీరొస్తారని బూస్ట్ కలిపి ఉంచాను" అంది. సౌభాగ్యరావు బాత్రూంకెళ్లి వచ్చి బట్టలు మార్చుకుని కూర్చున్నాడు. పిల్లాడిని గుడ్డతో కట్టిన ఉయ్యాల్లో పడుకోబెట్టి నిద్రపుచ్చింది కౌశల్య. సతి పుట్టింటికి వెళ్లాకా ఒక్కసారికూడా భర్త ఆమెను చూడటానికి వెళ్లలేదు. అందుకని ఆమెకు అతనిపై బోలెడు కోపం వచ్చింది. అతనికి కూడా ఆమె చెయ్యాడింపు గుణంమీద అలవికాని అసహనం ముదిరింది. బూస్ట్ కప్పులో పోసితీసికొచ్చి సౌభాగ్యరావుకిచ్చింది. "పుట్టిన మన బాబుమీద వట్టేసి చెబుతున్నా! ఈనాటి నుంచీ ఎటువంటి తప్పులూ చెయ్యను నన్ను క్షమించండి" అంది. వర్షించబోతున్న మేఘాల్లా ఆమె కళ్లు సజలాలు అయ్యాయి. దగ్గరకు చేరి ఆమె వంచిన తలను ఎత్తి అక్కునజేర్చుకున్నాడు. క్షమాగుణంతో "అసలు సతీ...! నువ్వు నామనసునే దోచిన దొంగవు. ఆపైన ఇంకాదొంగవని నిరూపించావు. ఇటుపై మంచి దానివౌతావనే నమ్మకం నాకుంది. ఓకేటేకిట్ ఈజీ..."అన్నాడు. వెంటనే కౌశల్యాసతి భర్తమెళ్లో వున్న ఒంటిపేట గోల్డ్ చైన్ తీసి పిల్లాడిమెళ్లో వేసింది. చేసిన పనిసమర్ధించుకోవాలని గడుసుగా "ఇది బాబుగాడికి బాగుంటుంది. మీరు మరో మూడు కాసులెట్టి పెద్దది చేయించుకోండి" అంది. సౌభాగ్యరావు "అమ్మదొంగా! నన్నే డైరెక్టుగా దోచేశావే!" అన్నాడు. ఇద్దరూపడిపడి నవ్వుకున్నారు. ఈలోగా పిల్లాడు కేర్‌మన్నాడు. సతి అటువెళ్లింది.

"అసలు సతీ...! నువ్వు నామనసునే దోచిన దొంగవు. ఆపైన ఇంకాదొంగవని నిరూపించావు. ఇటుపై మంచి దానివౌతావనే నమ్మకం నాకుంది. ఓకేటేకిట్ ఈజీ..."అన్నాడు. వెంటనే కౌశల్యాసతి భర్తమెళ్లో వున్న ఒంటిపేట గోల్డ్ చైన్ తీసి పిల్లాడిమెళ్లో వేసింది. చేసిన పనిసమర్ధించుకోవాలని గడుసుగా "ఇది బాబుగాడికి బాగుంటుంది.